క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గన్నవరం: మండలంలోని కేసరపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతులు, కొత్త లైన్లు ఏర్పాటు నిమిత్తం శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వెంకటనరసింహాపురం కాలనీ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుణదల ఈఈ పి.హరిబాబు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రామవరప్పాడులో...

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం రామవరప్పాడు పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8.30 నుంచి 11.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ పరమేశ్వరరావు తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, నూతన స్తంభాల ఏర్పాటు నిమిత్తం గ్రామంలోని పటేల్‌నగర్, సాయినగర్, హనుమాన్‌నగర్, టెంపుల్ ఏరియా, ఫ్లైఓవర్ దిగువ ప్రాంతం, రైల్వేస్టేషన్‌కట్ట ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు శ్రీరామలింగేశ్వర ఆలయం మూసివేత

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం ఈ నెల 28న మూసివేయనున్నట్లు ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు తెలిపారు. చంద్రగ్రహణం సందర్భంగా 28న ఉదయం 8 నుంచి 29న ఉదయం 8గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేస్తామన్నారు. ఆలయం సంప్రోక్షణ చేసిన అనంతరం ద్వారాలు తెరుస్తామని భక్తులు గమనించాలని ఆయన కోరారు.

మంగళగిరి ఎయిమ్స్‌కు ఆర్టీసీ సర్వీసు

ఉయ్యూరు: మంగళగిరి ఎయిమ్స్‌కు ఆర్టీసీ సర్వీసులు ప్రారంభించామని ఉయ్యూరు డిపో మేనేజరు కెఎస్‌ఆర్‌కె ప్రసాద్ తెలిపారు. స్థానిక బస్టాండు ఆవరణలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాల అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. డిఎం ప్రసాద్ మాట్లాడుతూ ఉయ్యూరు డిపో నుంచి కంకిపాడు బస్టాండు మీదుగా ప్రతి రోజూ ఉదయం 5.25 నుంచి రాత్రి 7.05 గంటల వరకూ 247 వి సర్వీసును మంగళగిరి ఎయిమ్స్ మీదుగా ఎన్‌ఆర్‌ఐ వరకూ ప్రారంభించామన్నారు. ఎయిమ్స్, ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రులకు వెళ్లే వారు ఈ సర్వీసులను వినియోగించుకోవాలని కోరారు. శుక్రవారం డయల్ యువర్ డీఎం ఉదయం 11 నుంచి 12 గంటల వరకూ జరుగుతుందన్నారు. సలహాలు, సూచనలు ఇచ్చే ప్రయాణికులు 9959224796 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

ప్రారంభమైన ఆర్టీసీ కార్గో డెలివరీ మాసోత్సవాలు

గన్నవరం: ఆర్టీసీ గన్నవరం డిపోలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు గురువారం నుండి ప్రారంభించినట్లు డిఎం పి.శివాజీ తెలిపారు. రాష్ట్రంలోని 84 ముఖ్య పట్టణాల్లో కార్గో డోర్ డెలివరీ సదుపాయం ఉందన్నారు. ఈ సేవలను డిపో పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు.

గంగూరులో ఘనంగా గార్మీషరీఫ్ పండుగ



పెనమలూరు: గంగూరులో గురువారం గార్మీషరీఫ్ పండుగను ఘనంగా చేశారు. గ్రామంలో గత 30 సంవత్సరాలుగా గార్మీషరీఫ్‌ను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మహబూబ్‌సుభాని జ్ఞాపకార్థం గ్రామంలో వందలాది మంది ముస్లింలు గొసేహాజం జెండాలను గ్రామంలో ఊరేగించి జెండా చెట్టు వద్ద ప్రతిష్ఠించారు. మేనేజింగ్ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ తస్లీమున్నీసా, అక్బర్‌పాషా, రఫీ, అజీమ్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

పామర్రు: స్థానిక కొత్త పేటలోని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు నందిపాటి సాంబిరెడ్డి తండ్రి నందిపాటి వెంకటరెడ్డి(90) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈనేపథ్యంలో గురువారం సాంబిరెడ్డిని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధైర్య పడవద్దని, పార్టీ మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం సాంబిరెడ్డి కుటుంబసభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు.

విద్యుత్ అవాంతరాలకు చెక్

- అందుబాటులోకి రానున్న మారేడుమాక సబ్‌స్టేషన్
- రూ.4 కోట్ల అంచనా వ్యయంతో పనులు
- తుదిదశలో నిర్మాణ పనులు



మారేడుమాకలో సిద్ధమవుతున్న విద్యుత్ సబ్‌స్టేషన్

కంకిపాడు: మండలంలోని మారేడుమాక గ్రామంలో విద్యుత్ అవాంతరాలకు ఇక చెక్ పడనుంది. గ్రామంలో చేపట్టిన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. త్వరలోనే ఈ సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా జరగనుంది. ఇది ప్రారంభమైతే ఇక లోఓల్టేజీ సమస్య ఉండదు.

రూ.4 కోట్ల అంచనాతో పనులు

మండలంలోని మారేడుమాక, పరిసర గ్రామాలకు ఉప్పలూరు విద్యుత్ ఉప కేంద్రం నుంచి విద్యుత్ సరఫరా అవుతోంది. తరచూ లోఓల్టేజీ, విద్యుత్ అవాంతరాల సమస్యలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించే దిశగా విద్యుత్ సంస్థ, ప్రభుత్వం చర్యలు తీసుకున్నాయి. మారేడుమాకలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. గ్రామానికి చెందిన దాత వితరణగా ఇచ్చిన స్థలాన్ని పూర్తిగా మెరక చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆ స్థలాన్ని గుర్తించి, ఆ ప్రదేశంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించేందుకు రూ.4 కోట్లు నిధులు కేటాయించారు. ఈ నిధులతో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టారు. సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా, అవసరమైన నియంత్రికల ఏర్పాటు ఇప్పటికే పూర్తయింది. సబ్‌స్టేషన్ సిబ్బంది విధులు నిర్వహించేందుకు, రికార్డులను భద్రపర్చుకునేందుకు అవసరమైన భవనాన్ని కూడా సిద్ధం చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణంతో పాటుగా ఉప్పలూరు విద్యుత్ ఉప కేంద్రం నుంచి మారేడుమాక గ్రామం వరకూ ఉన్న ప్రధాన విద్యుత్ లైన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయి. ఇప్పటికే హెవీ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసేందుకు అనువైన విద్యుత్ స్తంభాలను రోడ్డు మార్గానికి ఇరువైపులా నిర్దేశించిన ప్రదేశంలో ఏర్పాటుచేశారు.

విద్యుత్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

ఇప్పటి వరకూ శివారు గ్రామాలుగా ఉన్న మారేడుమాక, మంతెన, తెన్నేరు, ఉంగుటూరు మండలంలోని పలు గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసే విషయంలో అవాంతరాలు ఎదురవుతున్నాయి. తరచూ విద్యుత్ ఓల్టేజీ, విద్యుత్ సరఫరా నిలుపుదలతో అవస్థలు పడాల్సిన పరిస్థితి. త్వరలోనే ఈ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మెరుగ్గా విద్యుత్ సేవలు అందుతాయి



గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. విద్యుత్ లైన్ల అనుసంధానం పనులు చురుగ్గా సాగుతున్నాయి. సబ్‌స్టేషన్ వినియోగంలోకి వస్తే ఇప్పటివరకూ మారేడుమాక, పరిసర ప్రజలు ఎదుర్కొన్న లో ఓల్టేజీ, విద్యుత్ ఇబ్బందులకు పరిష్కారం దొరుకుతుంది. మెరుగ్గా విద్యుత్ సేవలు అందుతాయి.

–సీహెచ్ ఆదర్శకుమార్, సర్పంచ్, మారేడుమాక

యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం



సబ్‌స్టేషన్‌లో విద్యుత్ నియంత్రికలు, అవసరమైన పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు అన్నీ ఏర్పాటు చేశాం. సిబ్బంది విధులు నిర్వహించేందుకు అవసరమైన భవనాన్ని అందుబాటులోకి తెచ్చాం. ఉప్పలూరు నుంచి మారేడుమాక వరకూ ప్రత్యేకంగా విద్యుత్ లైన్ ఏర్పాటుచేస్తున్నాం. వారం, పది రోజుల్లో పూర్తి స్థాయిలో సబ్‌స్టేషన్‌ను అందుబాటులోకి తెస్తాం.


–తాళ్లూరి అశోక్‌కుమార్, విద్యుత్ ఏఈ, కంకిపాడు

క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



పెనమలూరు: ఉత్తమ ప్రతిభ చాటి బహుమతి గెలుచుకున్న క్రీడాకారులను ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అభినందించారు. కానూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం వణుకూరు, గోసాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులు ఇటీవల తెలంగాణలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచారు. క్రీడాకారులను అభినందించి క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం అందించారు.

మైనార్టీల అభివృద్ధికి సీఎం జగన్ కృషి



ఉర్దూ లైబ్రరీలో తనిఖీలు చేస్తున్న షేక్ మస్తాన్‌వలీ

ఉయ్యూరు: మైనార్టీల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర ఉర్దూ అకాడమి కార్యదర్శి షేక్ మస్తాన్‌వలీ అన్నారు. ఉయ్యూరు పట్టణంలోని ఉర్దూ గ్రంథాలయంని గురువారం ఆయన సందర్శించారు. మస్తాన్‌వలీ మాట్లాడుతూ రాష్ట్రంలో 36 ఉర్దూ గ్రంథాలయాలు, కంప్యూటర్ సెంటర్లు ఉన్నాయన్నారు. డిప్యూటీ సీఎం అంజాద్ బాషా సహకారంతో మైనార్టీల సంక్షేమానికి, ఉర్దూ గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అకాడమీ డైరెక్టర్ దిల్షాద్ నజరానా, మైనార్టీ నాయకులు అహ్మద్‌ఖాన్, బిస్మిల్లాఖాన్, అబ్దుల్‌రహమాన్, లైబ్రేరియన్ ఉమర్, మహ్మద్ సులేమాన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



తాడిగడపలో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారథి.

పెనమలూరు: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసి నేడు ప్రజల ముందుకు వస్తున్నామని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. తాడిగడప శ్రీనివాసనగర్ పరిధిలో కాలువ కట్టపై గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు లబ్ధిదారులకు అందజేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగనన్న నవరత్నాలు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీ మేరకు నవరత్నాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అమలు చేశామని తెలిపారు. జగనన్న బటన్ నొక్కి ఆర్థికసాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. అలాగే ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తోందని చెప్పారు. ప్రతిపక్షాలు పేదలు బాగుపడుతుంటే చూసి ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తూ కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.ప్రకాశరావు, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, వైఎస్సార్ సీపీ నేతలు పి.కిషోర్, నర్రా చంటి, వెలిశల ప్రసాద్, కాకి శ్రీనివాసరావు, ఈదా రాజేష్, కె.కృష్టోఫర్, కాదర్‌బాషా, ముజీబ్, పి.సాంబయ్య, బబ్లూ, రమేష్, అంకెం రాజేష్ పాల్గొన్నారు.

పేదలను మోసం చేస్తే కఠిన చర్యలు

పేదల ఇళ్ల నిర్మాణం చేసే విషయంలో కొందరు కాంట్రాక్టర్లు మోసాలకు పాల్పడుతున్నట్లు తనకు ఫిర్యాదులు అందాయని అటువంటి కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పార్థసారథి హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతో పాటు, ఇల్లు కట్టిస్తామని పేదలకు ఆశ చూపి సొమ్ము వసూలు చేసిన కాంట్రాక్టర్లు వెంటనే ఇళ్లు నిర్మాణం చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. లేనిపక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కేసులు పెడతామని పేర్కొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గ పరిధిలో ముగ్గురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అందజేశారు. పెనవమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో రూ 4.80లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు బాధితులకు పంపిణీ చేశారు. వణుకూరు చెందిన కొత్తపల్లి దుర్గారావుకు రూ 50వేలు, ఈడుపుగల్లుకు చెందిన మాదు లక్ష్మీవీరరాఘవమ్మకు రూ 2.80లక్షలు, జగన్నాథపురం గ్రామానికి చెందిన కాజా శ్యామ్‌ప్రసాద్‌కు రూ 1.50లక్షల చెక్కులు అందించారు.

1000 మందికి వైద్య పరీక్షలు

రామవరప్పాడు: కార్పొరేట్ ఆస్పత్రిల్లో వైద్య సేవలు పొందలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు అన్నారు. విజయవాడరూరల్ మండలం ప్రసాదంపాడు సచివాలయం–3 ఆవరణలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 1000 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు దూరు రత్నం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కంకిపాడులో...

కంకిపాడు: మండలంలోని గొల్లగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నత్తా దుర్గాభవాని ప్రారంభించారు. వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, అగ్రిబోర్డు చైర్మన్ చాట్ల విజయ్ బాబు, మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ పి.అనూష, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలకు వైద్య సేవలు

పెనమలూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేదలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ ఎన్.ప్రకాశరావు అన్నారు. యనమలకుదురు–1 సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిగడప మున్సిపాలిటీలోని 19 సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు శ్రీనివాసరావు, వినోద్, చాంద్‌బాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.



యనమలకుదురులో మందులు పంపిణీ చేస్తున్న కమిషనర్ ప్రకాశరావు



గొల్లగూడెంలో వైద్య సేవలను పర్యవేక్షిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

బుద్దవరంలో...

బుద్దవరం(గన్నవరం): మండలంలోని బుద్దవరం ఎంపీపీ పాఠశాలలో గురువారం పెద్ద ఆవుటపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని ప్రారంభించారు. అనంతరం రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించడంతో పాటు మెడికల్ కిట్లను అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య, సర్పంచ్ బడుగు బాలమ్మ, ఎంపీడీవో సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో...

ఉంగుటూరు: ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపడుతోందని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. వెల్దిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. 903 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ–2 కొట్నాని చంద్రశేఖర్, తహసీల్దార్ డి.వనజాక్షి, ఈవోఆర్డీ అమీర్ బాషా, కార్యదర్శి సాయిబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు



ఓగిరాల జగనన్న సురక్ష క్యాంపులో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే వంశీ

హనుమాన్‌జంక్షన్‌రూరల్: ప్రజలందరూ ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టారని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అన్నారు. బాపులపాడు మండలం ఓగిరాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జగనన్న సురక్ష క్యాంపులను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వైద్య శిబిరంలో ఎమ్మెల్యే వంశీ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య సేవలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బాపులపాడు వైద్యాధికారి డాక్టర్ ఎంజే మంజూష నేతృత్వంలోని వైద్యుల బృందం 621 మంది గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, బాపులపాడు జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచ్ కగ్గా పద్మావతి, ఎంపీడీవో కె.జోగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ కె.వెంకటరమణ, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

తాడిగడప ఖబరస్తాన్ స్థలం పరిశీలించిన తహసీల్దార్



తాడిగడపలో ఖబరస్తాన్ స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శివయ్య

పెనమలూరు: తాడిగడప గ్రామంలో ఖబరస్తాన్ స్థలాన్ని తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య గురువారం పరిశీలించారు. తహసీల్దార్ శివయ్య వివరాలు తెలుపుతూ తాడిగడపలో 12 సెంట్లలో ఖబరస్తాన్ ఉందన్నారు. మరో 18సెంట్లు కలిపి మొత్తం 30సెంట్లు ఖబరస్తాన్‌గా ముస్లింలు ఉపయోగిస్తున్నారు. ఖబరస్తాన్ స్థలానికి సంబంధించి టైటిల్ కావాలని స్థానిక ముస్లింలు ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఖబరస్తాన్ స్థల పరిశీలన చేశానని టైటిల్ ఉత్తర్వులకు కలెక్టర్‌కు నివేదిక పంపి అనుమతులు తీసుకుంటామని పేర్కొన్నారు.

కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే వంశీ ఆర్థిక సాయం

నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామంలో విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ రూ 5లక్షల ఆర్థికసాయం అందించారు. ఆ మొత్తాన్ని నున్న గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి చేతుల మీదుగా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులకు అందజేశారు.

మొబైల్ ఫోన్లు అందచేత

ఎమ్మెల్యే వంశీమోహన్ సొంత నిధులతో కొనుగోలు చేసిన మొబైల్ ఫోన్లను నున్న గ్రామంలోని 72మంది వలంటీర్లకు, సచివాలయాల సిబ్బంది 23మందికి అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందజేయాలని కొమ్మా కోటేశ్వరరావు, నాగిరెడ్డిలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటూరి సరళశ్రీనివాస్, ఉపసర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, పార్టీ నాయకులు శివరామిరెడ్డి, హనుమా, ముత్తారెడ్డి, బొంతు సాంబిరెడ్డి, శ్రీనివాస్, సుందరయ్య, సచివాలయ కన్వీనర్లు జూనపూడి కృష్ణ, కాటూరి నాగరాజు, ప్రేమ్‌నాయక్, షేక్ హుస్సేన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జీటీవి రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జన్మనక్షత్ర పూజలు



ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జన్మనక్షత్రం పూర్వభాద్రను పురస్కరించుకుని గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని, స్వామివారిని వివిధ రకాల పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు అభయాంజనేయస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గాప్రసాద్, ఆలయ పాలకమండలి చైర్మన్ నెరుసు భూషణం, ఈవో కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి రైతుభరోసా పథకం సోషల్ ఆడిట్



విజయవాడరూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రైతుభరోసా పథకంపై సోషల్ ఆడిట్(సామాజిక తనిఖీ) శుక్రవారం నుంచి విజయవాడరూరల్ మండలంలో నిర్వహించబడుతుందని మండల వ్యవసాయాధికారి బి.రంగనాథబాబు తెలియజేశారు. మండలంలోని 19 రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతు భరోసాకు అర్హులైన వారి జాబితాను ప్రకటిస్తారని, అర్హత వుండి జాబితాలో పేరు లేనివారు తమ వివరాలను రైతు భరోసా సిబ్బందికి అందజేయాలన్నారు. ఇతర వివరాల కోసం సమీపంలోని రైతుభరోసా కేంద్రంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

కార్మిక, రైతు సంక్షేమమే కేసీపీ లక్ష్యం

ఉయ్యూరు: కార్మిక రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీపీ సేవలు అందిస్తోందని యూనిట్ హెడ్ వై.సీతారామదాసు అన్నారు. స్థానిక కర్మాగారంలో సంస్థ చైర్మన్, ఎండీ వెలగపూడి మారుతీరావు 91వ జయంతి, నాణ్యతా దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. మారుతీరావు విగ్రహానికి నివాళులర్పించి 15మంది కార్మికులకు రూ 3 లక్షలు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా సీతారామదాసు మాట్లాడుతూ చక్కెర పరిశ్రమలో నూతన సంస్కరణలు తీసుకొచ్చి నాణ్యతకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి రైతులు, కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన ఘనత మారుతీరావుదని కొనియాడారు.